# చెలియలికట్ట



"కృష్ణమూర్తి పెళ్ళికి వెళితే రావుగార్ని చూసి ఉంటే వాడికి కోపం రాలేదు కదా, తిరిగి అదే ప్రశ్న మొదటి ప్రశ్న, 'ఏ పెళ్ళిళ్ళందురా?' అని. తిని చేశాడు. వాడు నా స్నేహితుడు. స్వంత కల్యాణానికి వరకే ఉద్యోగం ఆడవాళ్ళు చేసేవారు. ఇప్పుడలాంటి ఉదాహరణ ప్రతియిల్లు చూపారు. ఇంతకేమిటి? నేను వాళ్ళ మగవాళ్ళ ఉద్యోగాలు చేస్తున్నారు గనుక, బి. ఏ. చదువుకు కారణం కాదు. అవి అయినంత మగవాళ్ళ ఆడవాళ్ళ పనులు చేస్తున్నారు. అలా వాడికి కోపం ఎందుకు వస్తుంది? జవాబు చెప్పి కుంటా అప్పుడయిందనిపించి 'ఫినిషింగ్' గా ఉన్నారు. అంటూ తానే మరొక నేనొద్దే తేనే 'రావుగార్ని' ఎందుకొస్తాడు? ఏ 'ఉద్యోగం లేని మగాడ్ని' అయ్యేవాడు. ఎంత అప్పుడయిందనుకున్నా ఒప్పుకోక్క లేదు వాడు. ఫైనా కాస్త కోపం వచ్చినట్టుగా కూడా కనిపించాడు. అంతలో వాడు నాకు చెం

మనిషి ఎన్నిటినైనా జయించగలడు. కాని ఒంటరితనం మాత్రం కొరకరాని కొయ్యే. ఒంటరితనం అలవాటు అయ్యేకొలది మనిషి తోటివారికి అంతకంతకు దూరం అవుతాడు. అనుమానం పెంచుకొంటాడు. సానుభూతి చంపుకొంటాడు. అలాంటప్పుడు నిర్బంధంగా మరొకరితో పొత్తు కుదిరితే ,

# చెలియలికట్ట

తగ్గిరివాడ్నైనట్లుగా అనిపించింది. మంచులా కరిగిపోయి, నా ఉద్దేశ్యాన్ని చెప్పివేశాను. వాడు విని ఆశ్చర్యపోయాడు. 'ఛీ వెధవా!' అన్నాడు. మరి అటువంటి అపూర్వమైన, అసహజమైన ఆలోచనలు, అభిప్రాయాలు ఉంటాయని కూడా వాడనుకొని ఉండడు"— డైరీలు వ్రాసుకోవడం కూడా ఇంతేనా? అబ్బ! ఈ మనిషి ఆల్జీబ్రా లెక్కలకన్నా అతి కష్టంగా ఉన్నాడే? చేయగా చేయగా ఆ లెక్కలైనా కాస్త అర్థమౌతున్నట్లుంటాయి! కానీ, ఈయనేమో— ఉహూ!— నిట్టూర్చి పేజీలు తిరగవేయసాగింది కళ్యాణి.

"ఈ జీవిత మెప్పుడూ పరిస్థితులకు తల వంచుతూనే ఉన్నది. పెళ్లి చేసుకోక తప్పలేదు. రామ్మూర్తి భార్యతో సహా వచ్చాడు పెళ్లికి. స్నేహితుంతో రహస్యాలు చెప్పుకోవచ్చును గాని, పెళ్లయిన వాళ్లతో అటువంటివి చెప్పుకోగూడదు. పెళ్లయిన తరవాత వెళ్లిపోబోతూ, వాళ్లిద్దర్ని గదిలోకి పిలిపించాడు రామ్మూర్తి. వాడు, 'ఒరేయ్! మా ఆవిడ ఏదో చెప్పాలనుకుంటూందిరా, విను!' అన్నాడు. ఆమె ఇంతకు ముందెప్పుడూ నాతో మాట్లాడలేదు. అందుకనే సందేహించి, 'మీరే చెప్పండి!' అన్నది. 'కాదులే, నీవే చెప్పు' అన్నాడు వాడు. కాస్త ముందు తడబడినా, చివరికి ధారాళంగా చెప్పుకుపోయిందామె. 'అబ్బాయ్! ఆయన నీ సంగతంతా చెప్పారు. నీవేమీ మనసులో అనుకోకుంటే, ఒక్క విషయం చెప్తాను. నిజంగా నీకు వచ్చిన ఆలోచన మనిషనేవాడికి రావలసింది కాదు. ఏదో అయిపోయింది. ఆ ఆలోచన వచ్చిన వేళ ఒక దుష్టవేళ అయి ఉంటుంది. అంతా మరిచిపోయి సుఖంగా జీవితాన్ని గడుపుకో! పెళ్లి దురాచారం కాదుగదా! సంతోషంగా అంగీకరించవలసినదానికి ఇంత ఒత్తిడి ఎందుకో నా కర్థంకాదు!' ఆమె ఇంకా చెప్పుకుపోయింది.

'పచ్చి పసుపు ముద్దలా ఉన్నది అమ్మాయి. చాలా అమాయకురాలిలా కనిపిస్తున్నది. అటువంటిది నీవు ఏ చిన్న సంఘర్షణ సృష్టించినా భయపడిపోతుంది! ఒకసారి ఆడదాని మనస్సును భయపెడితే తిరిగి ఆ మనస్సు చేత నిన్ను నమ్మింపజేసికోవడం కష్టం! అందువల్ల వచ్చే దుష్ఫలితాలు ఎంత అనర్థకంగా ఉంటాయో ఊహించుకోవలసిందే! మరి, మాకు మాట ఇయ్యి—ఆమెతో సంతోషంగా జీవితాన్ని గడుపుతానని!'

—ఆమె అట్లా మాట్లాడుతూంటే నా వ్యక్తిత్వం ఎక్కడికో కుంగిపోతున్నట్లనిపించింది. నేనేమీ మాట్లాడలేకపోయాను. అప్రయత్నంగా ఆమెకు నమస్కారం పెట్టాను. నన్ను పెళ్లాడిన తరవాత, తిరిగి ఆ సన్నివేశాన్ని ఊహించడానికి నాకు భయం వేసింది. నేను ప్రపంచంలో ఒంటరివాణ్ణనిపించింది."

కళ్యాణికి తన ముందొక అగ్ని పర్వతం బద్దలవుతున్నట్లనిపించింది. ఆమెకంతా అయోమయంగా ఉన్నది. ప్రపంచంలో ఒంటరిగా ఉన్నవాడు తన భర్త కాదు. తానే ఒంటరిదైనది! ఆయనవి అమానుష భావాలా, అతిమానుష భావాలో? ఏవో ఒక భావాలు! ఆ ఆలోచనలైనా ఆయనకు తోడుగా ఉండి, జీవితాన్ని నడుపుతున్నాయి. మరి తన పరిస్థితి ఏమిటి? తనకా ఊహ సంచయం కూడా లేదు! తనకు వ్యక్తిత్వం లేదు! ఒక బండిచక్రంలా ఆ ఇరుసు వెంట తిరగడంతప్ప మరేమీలేదు!

'ఇప్పుడు నాకేం చదు'వన్నా వినిపించుకోలేదు. 'పెళ్లయిన తరవాత ఇంకా చదువేమి'టని అత్త, మామా చెప్పినా వినలేదు! తనను బలవంతాన కాలేజీలో చేర్పించారు! అల్లుడు తన మాట వినలేదని వాళ్ళు మూతులు బిగించుకుని కూర్చున్నారు. ఉరుమురిమి మంగలం మీద పడ్డట్లు, తల్లిదండ్రులకు తన ప్రమేయమేమీ పట్టలేదు! తానిన్నాళ్ళు ఏవో మంచుతెరల మాటున ఉండిపోయింది! మంచి, చెడ్డ ఏమీ తెలియలేదు! నిజంగా, తానే ఒంటరిది!

దప్పికగొన్న లేడిపిల్ల పరుగెత్తినట్లు కాగితాలు తిరగవేయసాగింది కళ్యాణి.

"నా బలహీనతతో కళ్యాణికి అన్యాయం చేస్తున్నానేమో? కని పెంచిన తల్లిదండ్రులను వదిలిపెట్టి నన్నే నమ్ముకుని ఉన్న కళ్యాణిని ఎలా చూస్తున్నానో నాకే తెలియాలి! పెళ్లి అంటే, వైవాహిక జీవితమంటే ఏవో ఆశలు, ఆశయాలు పెట్టుకుని వచ్చిన కళ్యాణిని నేనెలా ఆదరిస్తున్నాను? 'కాలేజీలో చేరతావా?' అని కూడా అడగలేదు! 'కాలేజీలో చేరు, కళ్యాణీ!' అన్నాను. కళ్ళు ఇంతవి చేసింది కళ్యాణి. నానుండి అటువంటి ఆజ్ఞను ఊహించి ఉండదు తాను. నావైపు అనుమానంగా చూసింది. 'నిజంగానే, కళ్యాణీ! నీవు చదువుకోవడం నా అభిమతం' అన్నాను. వేలు కొరుక్కుంటూ కన్నుల్లో నీళ్లు నిండిన కళ్యాణి పరిదీనాకృతి ఒక సముద్ర కెరటంలా నన్ను తాకింది!

వాసిరెడ్డి సాంబశివరావు

'నాకిప్పుడు పిల్లలు, అవి ఏం వంట [illegible]?'— నన్ను నా అభిప్రాయం నించి మరల్చడానికి ఎంతగానో ప్రయత్నించింది కళ్యాణి. అయినా కాలేజీలో చేరక తప్పలేదు. ఇంటి పనులకు పని మనిషిని పెడదామన్నాను. కళ్యాణికి అంతటితో ఓరిమి నశించింది. 'దానికంటె పెళ్లాన్ని వదిలిపెట్టి వెయ్యకూడదూ' అని ప్రశ్నించింది. అమ్మో! కళ్యాణిలో అంత ఉద్రేకం ఉన్నదని నాకు తెలియదు! ఇంతవరకూ ఆమె ఆ ఉద్రేకాన్ని అణిచిపెట్టడమే ఆశ్చర్యం! చదువు, ఇంటిపనులు ఆమెకు తీరికలేకుండా చేశాయి. అప్పుడప్పుడు నేను రాకముందే కటిక నేలమీద నిద్రపోయేది!"

కళ్యాణికి ఎంత చదివినా భర్త అంతర్యం అంతుపట్టలేదు. అసలు ఈ డైరీ ఇలా వ్రాయడమేమిటి? విప్లవాలాంటి ఏ అభిప్రాయాన్ని మనసులో ఉంచుకుని, ఆయన వ్యవహరిస్తున్నారు? నిజంగా తాను గడుపుతున్నది వైవాహిక జీవితమేనా? పల్లాన్ని అనుసరించిపోయే ప్రవాహంలాంటి తన జీవితంలో ఈ డైరీ ఏమి మార్పును తీసుకొని రాబోతున్నది?

"ఇంటిలోకంటె కాలేజీలో కళ్యాణి పరిస్థితి మరీ దుర్భరమైనట్లుంది. 'కాలేజీ నరకప్రాయంగా ఉన్నదండీ!' అన్నది. కుర్రవాళ్లేవో వెకిలి చేష్టలు చేస్తున్నారట. 'కాలేజీ మానివేస్తానండీ!' అన్నది. 'కళ్యాణీ! మాటిమాటికి నన్ను వేధించావంటే తరవాత విచారించవలసి వస్తుంది! నా ఇష్టానికి వ్యతిరేకంగా నడుచుకోవాలని ఉంటే నీవు నన్ను వదిలిపెట్టి వెళ్లిపోవచ్చు! అభ్యంతర మేమీ లేదు.' కళ్యాణి ఏడ్చింది. ఆమె పరిస్థితి నా హృదయానికి తాకింది. నన్ను నేను పరీక్షించుకోగల శక్తి పోతూంది. నేను పెళ్లి ఎందుకు చేసుకున్నాను?"

కళ్యాణి మరికొన్ని పేజీలు తిప్పింది.

"కళ్యాణి పరీక్ష తప్పింది. ఆరోజు ఎంతో తప్పు చేసినదానిలా ప్రవర్తించింది. తన సర్వస్వాన్ని కోలుపోయినదానిలా విలపించింది! కాని, నేనేమీ అనలేదు! ఆమె నేనైనా అనడం అన్యాయమవుతుంది. అయిష్టంగానైనా పెళ్లి చేసుకుని, అందుకనుగుణంగా నడుచుకోలేకపోతున్నవాణ్ణి! ఈ సంతవు బ్రాహ్మణార్థంగా చదివిస్తే ఆమె ఏం చదువు గలుగుతుంది? ఏం పనవుతుంది? పైగా బంగారంలాంటి గ్రూపును ఎన్నిక చేయిస్తిని! 'బాబో! నాకీ లెక్కలసలు సరిపడవండీ!' అని మొత్తుకొన్నది!"

కళ్యాణి పేలవంగా నవ్వుతూ పేజీలు తిప్పింది.

"రామ్మూర్తి ఉత్తరం వ్రాశాడు. వాడాద్యంతాలు లేని సృష్టివంటి వాడు. ఆ పెళ్లికి రావడం మినహాయించి, ఆ తరవాత అజాపజా లేదు! ఉత్త తిరుగుబోతు! భార్యామణిని వెంట వేసుకుని, వచ్చిన చోట్లకు తిరగడమే వాడి పని! మరి ఆ పూర్వులిచ్చిన ఆస్తి ఎలా తరుగుతుంది? పైగా నేను ఉత్తరం వ్రాయలేదని ప్రశ్నిస్తాడు! 'ఒరేయ్, శేషూ! నీవు బొత్తిగా మమ్మల్ని మరిచి పోయినట్లున్నావే? అయినా అది మా ఆవిడకు ఒక్క

విధంగా ఎంతో హాయిగా ఉన్నవి. "పోనిండి! అంత కంటె కావలసినదేమిటి?" అన్నది. మరి ఇంతకీ ఇద్దరు మనుష్యులైనా రాలేదా? వెంటనే తెలియ జెయ్యి— ఇదీ వాడు వ్రాసిన ఉత్తరం! ఆ ఉత్తరానికి ఇవాళే జవాబు వ్రాశాను."

కళ్యాణి నిట్టూర్చింది.

జీవితమంటే పుండిపెట్టలేని దృష్ట్వ ప్రకృతిని ఆధారంగా తీసుకుని అభ్యాసాలు ప్రయత్నించడం. అంతేకాని, తాము చూసేది సినిమాల్లోలా ఒక ప్రేమ చెప్పి, ఒక వ్యక్తికి, దేనికి వెంపర్లాడి సంచరించడం కాదు. పెళ్ళిచేసుకుని ఇలా కాలేజికి వెళ్ళడము, ఆయనలా ఆఫీసు పనులు చూసుకోవడము, మాట పలుకు లేకుండా ఉండడము, ఈ విధంగా ఆత్మను హింసించుకొంటూ డైరీలు వ్రాసుకోవడము, మంచికో, చెడ్డకో కన్నీరు పెట్టడము—ఇదా జీవితం? తనుకూడా ఒకప్పుడనుకొనేది—తాను పెళ్ళిచేసుకోకుండా ఉండాలని, సంగీత జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకుని ఏదో సాధించాలని. కాని, ఏదో ఒక విచిత్ర జీవన ప్రవాహంలో కొట్టుకొని పోతున్న ఈ సంఘ వ్యవస్థ ఏ వ్యక్తి విధానానికి నిలబడి ఉండలేకపోతూంది. ఇట్టి పరిస్థితుల్లో ఇలాంటి ఆలోచనలకు చోటులేదు. అయినా నా కర్మమే ఇట్లా కాలింది కాబోలు! లేకపోతే ఈ దురదృష్టమేమిటి? ఒక్కనాడైనా ఒక తీయని పలుకు, ఒక చల్లని చూపు, ఒక చిన్నని నవ్వు—దేనికీ నోచుకోలేదు తాను! తన 'భర్త'కు తనపై ఈ వైముఖ్య మెందుకు? మనిషి పిరికి కాడు! మరి తన భర్తకు మరెవరైనా స్త్రీపై మనసు ఉన్నదా? ఆ ఊహ రావడమే పిచ్చి! వ్యక్తం చెయ్యలేని కోరడు! వారం రోజుల కొకసారైనా బట్టలు మార్చుకోడు! ఆ అతిపొదుపు చెప్పులకు అతుకులు వేయించుకుంటాడే తప్ప, కొత్తవి కొనుక్కోడు! అన్నిటికి మించి ప్రత్యేకమైన విషయం ఈ డైరీ! ఇలాంటివేవైనా ఆయన జీవిత ప్రవాహాన్ని ఉద్ధృతం చేస్తున్నాయంటే, ఆ ఉద్ధృతపు ఉరవడి పరవడులు తెలియజేసేటట్టువంటి ఈ డైరీలో కనబడకుండడం ఎలా? 'ఓ దైవ సమానమైన భర్తగారూ! మీ జీవితంలో నేను ప్రవేశించడం మీ కిష్టం కావట్లేదు! మరి ఎందుకి ఆత్మవంచన చేస్తున్నారు? నన్నెందుకు మోసంచేశారు? అసలింతకీ మీ మనస్సులో ఉన్న అమానుషమైన ఆ ఆలోచన, ఆ అభిప్రాయము ఏమిటి?'

తరవాత పేజీలో ఈ మాటలే వ్రాసి, డైరీ యథాస్థానంలో ఉంచింది కళ్యాణి. అన్ని పత్రాలు ఎప్పుడో ఒకప్పుడు బద్దలవక మానవు! అవి ఎంత తొందరగా బద్దలైతే అంత మంచిది! ఈ నాటకం ఎంత తొందరగా పరిసమాప్తమైతే అంత మంచిది!

* * *

ఎండలు మండిపోతున్నాయి. అసలు నిజంగా మాడి పోతున్న వాళ్ళు మనుష్యులు! విసనకర్రలు పెట్టి విసురు కుంటూంటే చెమటలు వస్తున్నాయి. సాయంత్రం ఆరుగంటలైనా ఆ వేడి తగ్గడం లేదు. ఏదో మహాపాపం చేసినట్లుగా ప్రకృతి రొప్పుతున్నది.

శేషగిరిరావు అప్పుడే ఆఫీసునుంచి వచ్చాడు. కళ్యాణి ఇంటిపని చేసుకుంటూ అతని రాక గమనించలేదు. శేషగిరి రావుకు కళ్యాణిలో ఈ మధ్య ఏదో మార్పు కని పిస్తున్నది. మనిషి నిశ్చింతంగా ఉంటున్నది. సంతోషం కనిపిస్తున్నది.

'ఎంతసేపటయిందో ఆయన వచ్చి? అలా నిల్చుండి పోయారేం!—' అలా మనస్సులో అనుకున్న కళ్యాణి భర్తవైపు ఒక చూపు చూసింది. ఆ చూపుకు తట్టుకోగల రాతి విగ్రహం శేషగిరిరావు. జేబులోనుండి ఒక ఉత్తరం తీసి ఆమెకందించాడు.

"ఏమిటది?" కళ్యాణి ప్రశ్నించింది.

"మీ నాన్నగారు ఉత్తరం వ్రాశారు."

"ఈ అకాల వర్తమానమేమిటి?"

"ఏమిటో? ఈ ప్రశ్న లెందుకు? తీసుకుని చదువుకోరాదూ?"

"ఉత్తరం వ్రాసింది మీకేగా! ఏం వ్రాశారో చెప్ప కూడదూ?"

శేషగిరిరావు ఆగాడు.

"అమ్మాయి క్షేమ సమాచారాలు తెలియజేయమని వ్రాస్తున్నారు!"

"ఇష్టమైతే తెలియజేయండి!"

"ఇష్టం కాకపోతే?"

"ఊరుకోండి!"

"మా అమ్మా నాన్నా రావాలనుకుంటున్నారట! ఉత్తరం వ్రాయమని వ్రాశారు!"

"అయితే? మారంగానే నిట్టూర్చారేం? వీళ్ళ రానియ్యండి. స్నానం చేయండి."

"ఉత్తరం ఏమని వ్రాయమంటావ్? మీ అమ్మాయి మీ కోసం ఎదురుతెన్నులు చూస్తున్నదని వ్రాయమంటావా?"

"నేను ఎదురుతెన్నులు చూడడంలేదు." కళ్యాణి లోపలికి వెళ్ళిపోయింది!

స్నానం ముగించి, భోజనానికి కూర్చున్నాడు శేషగిరి రావు.

"మీ కెలాగా వాళ్ళు రావడం ఇష్టం లేదుగా? నే వెళ్ళి నాలుగు రోజులుండి రానా?"—వడ్డిస్తూన్న కళ్యాణి అడిగింది. ఆ మాటకు పెద్ద పిడుగు తగిలినట్లైంది. శేషగిరిరావు ఆశ్చర్యంగా కళ్యాణి వైపు చూశాడు.

"నీ ఉద్దేశ్య మేమిటి?" అతడు ప్రశ్నించాడు.

"మరి వాళ్ళు రావడం ఇష్టమైతే అన్ని ప్రశ్న లెందుకు వేస్తారు?"

"అరె! వాళ్ళొస్తే ఉండే వెళ్ళు!"



కోతి కులాసా సవారీ

చిత్రం—ఎస్. విఠల్‌రావు (బెంగుళూరు.9)

"రేపే ప్రయాణం!"

కాలి, ఆరిపోబోతున్నా కన్నె శేషగిరిరావు! వెంట ఉన్న కన్నె కళ్యాణి!

* * * *

'కళ్యాణి ఊరికి వెళ్ళింది. ఆ ప్రయాణ మొక నాటకంలా జరిగింది. కళ్యాణికి తన జీవిత విధానం లోని విపర్యయం ఈ నాటికి గోచరించినట్లున్నది. ఆమె ప్రతి విషయాన్ని విరిచినట్లుగా మాట్లాడు తున్నది. ఉండి, ఉండి ఏదో ఒక తుఫాను సృష్టిస్తుం దేమోనన్నట్లుగా ఉంది. ఆమె వ్యక్తిత్వం ముందు నే నెందుకు పనికిరానివాణ్ణిగా అయిపోతున్నాను.

కళ్యాణి నానాటికి కృశించిపోతున్నది. "నీవు తింటు న్నావా? తినడంలేదా?" అనైనా అడగలేక పోతున్నాను.

పెళ్ళిచేసుకోకూడదనుకున్నాను. అది అసంభవ మని పించింది. అట్లాఅయితే, పెండ్లిచేసుకుని ఆ బంధాన్ని ఏదో ఒకవిధంగా తెంచివేద్దామనుకున్నాను. చివరికి, ఆమె ఏదైనా ఒక తప్పు చేసేట్లుగా చూసి, నలుగురికి తెలిసేటట్లు చేసి, ఆమెను వెళ్ళగొడదా మనుకొన్నాను. పెళ్ళి అనగానే నాకు కలిగిన ఊహాలవి. ఆ ఊహాలన్నీ రామ్మూర్తికి చెప్పాను. పెళ్ళయింది. అమ్మా నాన్నా లేకపోయినా వాళ్ళకు బదులు నాయనమ్మ పోరాడి పోరాడి, నన్ను పెళ్ళిఅనే పంకిలంలో పడేట్లుగాచూసి కన్ను మూసింది. అప్పటినుండి నా ఈ జీవితం ఇంత చప్పగా కొనసాగుతూంది! కళ్యాణి కదలికల్లో నా ఊహ ఊహాగానే నిలిచిపోతున్నది. ఆమె ఉనికిలో నా వ్యక్తిత్వం క్రీనీడలా మాత్రమే ప్రసరిస్తున్నది. ఇక దీనికి పరి ష్కార మేమిటి? ఏది ఏమైనా నాకు, ఇప్పటికీ, ఈ వైవాహిక జీవితాన్ని కొనసాగించ మనస్కరించడం లేదు. కారణం? ? నాకు తెలియని ఈ నా మానసిక విచిత్ర స్థితిలో పడి, కళ్యాణి నుగ్గిపోవలసినదేనా?'

డైరీ వ్రాద్దామని గదిలోకి వెళ్ళాడు శేషగిరిరావు.

తన జీవిత విధానానికి సూచిక ఈ డైరీ. జీవితంలోని విశేషాలు, విచిత్రాలు, ఆటుపోటులు అన్నీ అందులో వ్రాసుకుని పదిలపరుచుకొంటున్నాడతడు. ఆత్మ వంచన చేసుకున్నా, ఆత్మ పరీక్ష చేసుకున్నా, తన ఊహ లన్నింటికీ అక్షర రూపాన్నిస్తాడతడు.

శేషగిరిరావు డైరీ తీశాడు. అందులో కళ్యాణి దస్తూరీతో ఏదో వ్రాయబడి ఉండడం ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆమె వ్రాసిన విషయం మరింత ఆశ్చర్య కరంగా ఉన్నది. కళ్యాణిలో ఇంత భావ జలధి పొంగు తున్నదని తనకు తెలియదు. ఆమెలో ఇంత విజ్ఞానాన్ని దాగి ఉన్నదా? మరొక్కసారి చదవాలనుకున్నాడు; ఇంకొక్కసారి చదువుకున్నాడు శేషగిరిరావు. అయినా ప్రయోజనం లేకపోయింది. అతని వ్యక్తిత్వం కొన్నై యినా చలించలేదు. మరి రాతి బొమ్మకు చక్కిలిగింత ఎక్కడిది?

ఇంతవరకు వచ్చిన ఈ విషయాన్నెలా పరిష్కరిం చాలి?

అతని ఆలోచనా సముద్రంలో ఒక్కొక్క కెరటమూ మనసులు కక్కుకుంటూవచ్చి, ఒడ్డున విరిగి అంతరా నమై పోతున్నది.

శేషగిరిరావుకు ఆ మనో మథనంలో చిక్కని ఒక ప్రశ్న అతని వ్యక్తిత్వాన్ని అణచివేసి, ముందుకు వచ్చింది.

"తన అసహజమైన, అమానుషమైన, విచిత్ర మైన ఆ అభిప్రాయపు నిజస్వరూప మేమిటి?"

దానికి ఏ స్వరూపమూ లేదు. ఒక దుష్టవేళలో తనలో ప్రకోపించిన రాక్షస భావమది. తన దరిద్ర జీవితంతో ఒంటరిగా ఉండవలసిన్న, మానసిక బల హీనత నుండి జనించిన ఆలోచన అది. ఇంతవరకు ఆ ఆలోచన తన బలహీనతపై అధికారాన్ని చలాయిస్తూనే వచ్చింది; తనను మంచి చెడ్డ లాలోచించుకోనీకుండా చేసింది. తనకు తెలియకుండానే తన జీవితం విరిగి పోయింది.

ఆ విరిగిపోయిన జీవితాన్ని పాదు కొలపడానికినాడు కళ్యాణి దగ్గరికి వెళ్ళాడు శేషగిరిరావు. ఒక చల్లనిచూపు, ఒక తీయని మాట, ఒక వెచ్చని స్పర్శ!—వీటితో ఆ జీవితం చిగిరించి, పూవులు పూసి, కాయలు కాస్తుంది! ★

# అక్షరాంజలి

## శనగన నరసింహస్వామి

సారె సారెకు నీవు హస్తములు సాచి
పిలిచితివి కౌగిలింప, నీ వలపు వినము
గా గ్రహింపక దూరముగా దొలంగి,
యో మహాదేవ! సర్వ బ్రహ్మాండనాథ!

కవిని నేనని అజ్ఞాన గరిమ నిను ని
రాదరించితినే కాని, యాదికవి, త్వ
దేక విరచిత విశ్వమహిష్ఠ కావ్య
బంధమున నక్షరంబైన పలుకలేను!

ఎంత దిగజారి పోయిన నీయమాయ
కాత్మపై గల్గ నీకు దయాలవంబు
అప్పుడప్పుడు వేదనా నయనాంబరాంబు
దాంతరజ్యోతివై తళుక్కని మెఱయుదు!

గగనగంగా మనోజ్ఞ మంగళ కిరీట
ధారి! హిమగిరి దీర్ఘశరీర! తావ
కీన పాదాంతరేణుసంకీర్ణ శీర్ణ
మృదుపిపీలిక నన్ను క్షమింపగలవా!

పడవల పరవళ్ళు

చిత్రం—బి. శ్రీమన్నారాయణ ([illegible])

